# ఐరావత చరిత్రము.

[ఈగ్రంథమును చిరుమూరి గంగాధరుఁడను కవి రచించినట్టుల విమర్శకులు దెలిపియున్నారు. గ్రంథారంభమునందుగాని అంత్యమునఁగాని కవివృత్తాంతముఁ దెలియు నాధారములు లేవు. కవిత్వము సరళముగ మృదుమధురముగ నుండును. ఈగ్రంథమున గాంధారి తొందరపాటు, ఐశ్వర్య గర్వములకుఁ గుంతి విచారపడి అర్జునుని సహాయమున నైరావతమును దెప్పించుకొని వ్రతసమాప్తిఁ గావించిన కథాంశము మనోహరముగా వర్ణింపఁ బడినది. ఆంధ్రభారతమున లేని యీవింతకథను గన్నడము నుండి యెవరో తెనిగించి యాలోపమును బూర్తి చేసి యుందురు. కౌరవులు మాతృదేవి యాజ్ఞ బాలింపఁ జాలక వృత్తికాగజమును నిర్మింపఁ బార్థుఁడు ఐరావతమును గొనివచ్చి శౌర్యస్థైర్యములు ప్రకటించిన కథాంశ మిందుఁ జదువఁ జవులూరుచున్నది. కవిత మృదుమధురపదభూయిష్ఠమై సరసతరము గానున్నది. చిరకాలము నుండి యజ్ఞాతముగానున్న యీగ్రంథరాజము పఠనీయమగుట ఆంధ్రుల సుకృతము.]

క. శ్రీవరగుణ జనమేజయ
భూవరుఁ డాభారతంబుఁ బొలుపుగ వినుచో

నై లవుండు పుడమిం బడిన భేరీశంఖమృదంగపటహఢక్కారావంబులు చెలంగ సింహనాదంబులు సేయుచు హతశేషులైన సైనికులు తురంగంబు గొనిపోయిన, శౌర్యనిధానుండైన శత్రుఘ్నుండు కుశానుజుం గాంచి బాణఘాతసంతాపంబు మాన మేనం బొదివి యెత్తికొని యిక్కుమారుండు రాఘవప్రతిబింబంబు కరణి నున్నవాఁడు, అతనికిం జూపవలయు నని పురంబునకుం దోడ్కొని పోవలయు నని తనువునం దొరఁగురుధిరంబులు సలిలపూరంబులం గడిగి రథంబున నబ్బాలు నిడికొని మఖాశ్వం బేగుదెసకుం జనియె.

— సీత లవునిఁ దలఁచి విచారించుట —

అంత నక్కడ భూపుత్రి తనయాత్మగతంబున, "నక్కటా! లవుం డాఁకొనియె నీవేళకు వచ్చినవాఁడు కాఁ"డని శోకంబునం బొక్కుచునుండ, మునికుమారులు పఱతెంచి "అమ్మా! నీకొడుకు మఖతురంగంబును బట్టి మార్కొను నరబలంబులం గనుపుగొట్టి యొక్కమహారథికు నెదిరించిన నతండు విలు ద్రుంచి మూర్ఛ నొందించి పట్టికొనిపోవుచు నున్నవాఁ"డనిన మేఘగర్జితంబునకుం భయపడు మరాళబాలిక పోలికఁ దనయునిం బేర్కొని బహువిధంబుల నడలుచునుండం గుశుండంతకమున్న మూలఫలంబులు సమిత్కుశపత్రపుష్పంబులునుం దెచ్చుటకై వనంబునకుం జనినయెడ నెడమక న్నదరెంగావున మనంబున భయంబునొంది తోడనె సమరవిజయ

కళువె వీరరాజకృత

# ఆంధ్రవచన భారతము.

## సభాపర్వము.

[ సంస్కృతభారతము ననుసరించి కళువె వీరరాజుచే వ్రాయఁబడిన వచన భారతమునుండి పరిష్కృతభాగ ముద్ధృతము. వీరరాజు వ్యాసకృత మగు భారతము యథారూపముగఁ దెలుగువచనమున స్వారస్యము రసముచెడనీక రచించెను. ఈకవి క్షత్రియ వంశజుఁడు. దొడ్డభూపాలుని పుత్రుఁడు. భారద్వాజసగోత్రుఁడు. ఋక్శాఖీయుఁడు. మైసూరు సంస్థానమును క్రీ. శ 1672 మొదలు 1704 వరకు పరిపాలించిన చిక్కరాయలకాలమున రాజకీయోద్యోగిగ నీకవివర్యుఁడుండెను

దాదాపుగ నింతవఱకు లభించిన వచనగ్రంథములన్నింటిలో నీభారతమె ప్రాచీనతర మని చెప్ప నొప్పును. హాలాస్యమాహాత్మ్యము, భగవద్గీత వచనములుగను భారతము కన్నడవచనముగను రచించిన నందిరాజు ఈకవికిఁ బుత్రుఁడు. ఈ వీరభూపాలుఁడు తాను గ్రంథకర్తయై భాషాసేవ గావించుటతోఁ దృప్తినొందక "వీరభూపాలీయ" మను నొక యలంకారగ్రంథమును గృతినొందెను. వీరరాజు సంస్కృత కర్ణాటాంధ్రాది బహుభాషావిదుఁడు. సరసకవితాకౌశలుఁడు.

వ. ... పుము, ధర్మరాజు ద్వారకా నగరంబున నుండి శ్రీకృష్ణదేవుని రప్పించి కౌరవులకును దనకును సంధి సేయవలయు నని ప్రార్థించి రాయబారంబునకుఁ బనుప నప్పుడు నట్లగుఁగాకయని హస్తినాపురంబునకు వచ్చి తన సామర్థ్యమున దానవుని గెలిచి విదురునింటికి ... పసమ్మతిన నత ... సేసెను. అంత ... గోపాలదేవు నెనర్చి సాష్టాంగదండప్రణామంబు లాచరించి "లోకనాయకా! మేలు గలుగ విజయము జేసితిరి. యీచరణారవిందంబులు గనుగొనుటవలన నే నెంతభాగ్యుల? కృతార్థుండ నైతి. ... నా జన్మంబు సఫలంబయ్యె. నా తపంబు ఫలించె. నా పుణ్యంబు లీడేరె. దామోదరా! మీరు నా గృహంబునకు వేంచేయుట చేసి జన్మాష్టమియు మహానవమియు అనంతచతుర్దశియు దక్షిణాయన పుణ్యకాలంబును ఉత్తరాయణ సంక్రాంతియుఁ దులామేష సంక్రాంతులును, దశమియు, నేకాదశియు ద్వాదశియు, నమావాస్యయు, సోమవారంబుల పుణ్యదినంబులు మాకు సమకూడె" నన్నుటయు నవ్వాసుదేవనందనుండు విదురుని జూచి "యతిశయించిన భక్తియు సకల శాస్త్రజ్ఞానంబును గల నీపలుకులకు మెచ్చితిఁ గావలసిన వరంబులు వేఁడు మిచ్చెద" ననిన నవ్విదురుండు సంతోషించి, "పురుషోత్తమా! నాయింట వేలకొలఁది బ్రాహ్మణులు భుజియింపవలయు, నా మందిరంబున బంధుజనంబులు నిండియుండవలయు. నేశయ

జోహారు = వందనము, ఖడ్డము = ఆటంకము, గాదు = అపవిత్రత, బుభుక్షిత, కిం నకరోతిపాపం = ఆఁకలిగొన్నవాఁడే పాపము చేయఁడు, జాహ్నవి = గంగ, ఏఁకట=తృప్తి, విద్యుల్లోకకల్లోలిని = గంగ, ఆసారపరిస్తారము = నీటిబిందువులుచల్లుట, గిలుకలు = ఛత్రివిశేషము, శంభళీజనము = దాసిజనము, వితానము = చాందిని, వృద్ధానుపూర్వకము = ముందు పెద్దవారలుండునట్లు, మందగతి = మెల్లఁగా, ముగ్ధేందుకళాకిరీటుఁడు = బాలచంద్రధరుఁడు, శివుడు. ఉర్వీగీర్వాణులు = బ్రాహ్మణులు. హంసజయాన = హంసగమన (స్త్రీ), అసితోత్పలము = నల్లగలువ, ఓగిరము = ఆహారము, ఉపస్తరించి = రాచి, మిథ్యాదృష్టి = రిత్తచూపు, షడ్రసీసామగ్రిరుచిమత్పదార్థములు = ఆఱురసములవస్తువులుగల రుచిగల వస్తువులు, సాజ్జె = వేపుఁబియ్యపుటన్నము, సరనాయి = సంకోచము, అతియ్యము = సమృద్ధి, వేలుపుగిడ్డి = కామధేనువు, నూపురము = అందె, పుండ్రేక్షు = చెఱకు, షాడబము = మధురాదిరసము, ఘంటాపథము = రాచబాట, అభ్యంతరభవనము = లోనియిల్లు, చట్టలు = భుజములు, క్రోధము = కోపము, పూరించెన్ = నించెను, శుద్ధాంతకాంత = భార్య, ప్రత్యుత్థానము = లేచుట, పండితమ్మన్య = పండితుఁడననుకొనువాఁడు, రాకింతుకన్ = మోదుట, ఉడుపతిమకుటుఁడు = శివుఁడు, తుఱఁగలి = ప్రకాశము, ఒఱగొఱ = సందేహము, అభ్యుదయము = మేలు, దూయమానము = బాధింపఁబడునది, ఱంకెలి = నాట్యకులము, అవ్యాహతగతి = నిరాటంకము, అపరాధభరము = దోషాతిశయము ముట్టఁగన్ = కొట్టఁగా, ఈసము = ఈర్ష్య, దంతి = వినాయకుఁడు, అపాంగము = కడకంటిచూపు, భవాని = పార్వతి, న్యక్కారము = తిరస్కృతి.

## ఐరావత చరిత్రము.

శైశవము = బాల్యము, సురపుంగవుదంతి = ఐరావతము, జటాభారము = జడలబరువు దంతావళము = ఏనుగు, కలధౌతము = వెండి, మృత్తిక = మట్టి, మృగమదఘనసారమిళితము = కస్తూరి పచ్చకర్పూరము కలసినది. పుణ్యకాంత = ముత్తైదువు, కపిత్థము = వెలగపండు, కుంబలాత్మజ =

